# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 146, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం -07 - ఆగష్టు - 2025


# కూటమి ఎమ్మెల్యేలంతా క్షేత్ర స్థాయిలోకి వెళ్లాలి

● లిక్కర్ కేసును సిట్ విచారిస్తోందన్న చంద్రబాబు

● కేసు గురించి కానీ, అరెస్టుల గురించి కానీ మాట్లాడొద్దని ఆదేశం

### మంత్రులకు చంద్రబాబు హెచ్చరిక

### లిక్కర్ కేసు గురించి ఎవరూ మాట్లాడొద్దు



అమరావతి: ఏపీ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక హెచ్చరిక జారీ చేశారు. లిక్కర్ కేసుపై కానీ, ఈ కేసులో జరుగుతున్న అరెస్టులపై కానీ మంత్రులు ఎవరూ మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ విచారణ జరుపుతోందని... దీనిపై ఎవరూ మాట్లాడవద్దని చెప్పారు. ఇదే సమయంలో కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన చేశారు. ఎమ్మెల్యేలకు ఈ ఏడాది హాలిడే టైమ్ అయిపోయిందని... ఇకపై అందరూ యాక్టివ్ అయి ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా పనిచేయాలని సూచించారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం విధానం వల్ల రాష్ట్రానికి రూ. 3,200 కోట్ల నష్టం వాటిల్లిందని సిట్ తెలిపింది. ఈ కేసులో 12 మందిని అరెస్ట్ చేశామని... మరో 12 మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయని వెల్లడించింది.

### వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ
## అక్కడి మంత్రులను బెదిరించారు



మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి

జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడింది

సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది

### కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో
## మరింత నైపుణ్యం పెంచుకోవాలి




విజయవాడ: సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. "20లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబో తున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు. కియా వచ్చాక వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుంది"అని మంత్రి లోకేశ్ అన్నారు.




● అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి తెచ్చారనేది మా అనుమానం: రేవంత్ రెడ్డి

● తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయన్న రేవంత్

● రాష్ట్రపతి ● అపాయింట్ మెంట్ దొరకలేదని విమర్శ

● బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య

ప్రధాని మోదీ , భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. "బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస (ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి).. పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా?"అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

హైదరాబాద్: రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ చేశామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ మిగతా..2లో

### రష్యా నుంచి మీరూ కొంటున్నారుగా..
## భారత్ ప్రశ్నకు నీళ్లు నమిలిన ట్రంప్!

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు పెంచుతామని వ్యాఖ్య

అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, ఎరువులు కొంటోందని భారత్ కౌంటర్

భారత్ వాదనపై స్పందించిన ట్రంప్..

ఆ విషయం తనకు తెలియదని వ్యాఖ్య

దీనిపై విచారణ జరిపాకే మాట్లాడతానని చెప్పిన అమెరికా అధ్యక్షుడు



2 లో

### సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి
## వెంటనే క్షమాపణలు చెప్పాలి



2

● సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం

● మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య

● ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్

### భారత్ లాంటి బలమైన మిత్రుడితో
## బంధం తెంచుకోవద్దు



టారిఫ్ ల పెంపు వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు హేలీ హితవు

భారత్ కంటే చైనానే రష్యా నుంచి ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తోందన్న హేలీ

చైనాకు 90 రోజుల మినహాయింపు ఇస్తూ భారత్ పై టారిఫ్ లు విధించడం సరికాదని వ్యాఖ్య

ఢిల్లీ: భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినా రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించారు. రిపబ్లికన్ మిగతా..2లో



2 లో

### కేసీఆర్ చెప్పినట్టుగానే
## జాగృతి ముందుకెళ్లింది

బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయని మండిపాటు

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్

జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించాం

బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయి




● తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు

● గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి

దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు లో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. మిగతా..2లో

## ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

● ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా: కేంద్రమంత్రి బండి సంజయ్

● బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుంది

● బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తే మద్దతిస్తామని స్పష్టం




హైదరాబాద్: ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే అని విమర్శించారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మిగతా..2లో

# వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారు



అమరావతి: జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సీఎంకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన చేశారంటూ నాదెండ్లకు చంద్రబాబు కితాబిచ్చారు. ఆటోడ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో కల్లు గీత కార్మికులకు కేటాయించిన దుకాణాల్లో బినామీలు వస్తే సహించబోనని సీఎం హెచ్చరించారు.

మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి

"మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా" అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

## భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధం తెంచుకోవద్దు: నిక్కీ హేలీ



ఢిల్లీ: భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినా రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ.. గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్ కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్ పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్ల ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్ కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్ కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్ లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్.. భారత్ పై మాత్రం టారిఫ్ ల మీద టారిఫ్ లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా?' అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## పాకిస్థాన్, చైనాలపై జెలెన్స్కీ సంచలన ఆరోపణలు

ఉక్రెయిన్: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. జెలెన్స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. "వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధభూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యా దళాలు రెండు క్షిపణి దాడులు, 107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది.

## ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

మొదటి పేజి తరువాయి



బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరవైందని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? చెప్పాలన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అన్నారు. ఎంతమంది బీసీలకు ఎంపీ సీట్లు ఇచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నించారు. మీరా.. బీసీల గురించి మాకు నీతులు చెప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత భాజపాదేనన్నారు. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్.. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు.

## మోదీ కోసం చేతితో రాఖీ తయారుచేసిన పాకిస్థాన్ సోదరి.. ఆహ్వానం కోసం ఎదురుచూపు



ఢిల్లీ: ప్రతి సంవత్సరం రక్షా బంధన్ రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాఖీ కట్టే కమర్ మొహ్సిన్ షేక్ ఈ ఏడాది చేతితో తయారు చేసిన రెండు ప్రత్యేక రాఖీలను సిద్ధం చేసి, ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించిన కమర్ మొహ్సిన్ షేక్ 1981లో వివాహం తర్వాత భారతదేశానికి వచ్చారు. గత 30 సంవత్సరాలకు పైగా ఆమె మోదీకి రాఖీ కడుతున్నారు. ఈ సంవత్సరం ఆమె ఓం, వినాయకుడి బొమ్మలతో రెండు రాఖీలు తయారు చేశారు. తాను ఎప్పుడూ మార్కెట్‌లో రాఖీలు కొనలేదని, ప్రతి సంవత్సరం ఇంట్లోనే స్వయంగా తయారు చేసి, వాటిలో ఒకదాన్ని ప్రధాని మోదీ చేతికి కట్టడానికి ఎంపిక చేస్తానని ఆమె తెలిపారు.

### మూడు దశాబ్దాల అనుబంధం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)లో మోదీ వలంటీర్‌గా ఉన్నప్పుడు ఆయనను మొదటిసారి కలుసుకున్నప్పటి జ్ఞాపకాలను కమర్ షేక్ పంచుకున్నారు. అప్పట్లో మోదీ ఆమెను పలకరించడం, ఆ చిన్న సంభాషణతోనే వారిద్దరి మధ్య ఒక సోదర బంధం మొదలయ్యిందని, అది మూడు దశాబ్దాలుగా కొనసాగుతోందని ఆమె చెప్పారు. అప్పటి నుంచి ఆమె ప్రతి సంవత్సరం మోదీ చేతికి రాఖీ కడుతున్నారు. ఒకసారి ఆమె మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుని ప్రార్థించగా, అది నిజమైంది. ఆ తర్వాత మోదీ ఆమెను తదుపరి దీవెన ఏమిటని అడిగినప్పుడు.. భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని కోరుకున్నానని, తన కోరిక ఇప్పుడు నెరవేరిందని, మోదీ ప్రస్తుతం మూడవసారి ప్రధానిగా ఉన్నారని కమర్ గుర్తు చేసుకున్నారు. గత సంవత్సరం రక్షా బంధన్‌కి ఢిల్లీకి వెళ్లడం షేక్‌కు సాధ్యం కాలేదు. కానీ ఈ సంవత్సరం ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం వస్తుందని, మళ్లీ ప్రధానిని కలవాలని ఆమె ఆశిస్తున్నారు. తన భర్తతో కలిసి ప్రయాణించి, తన చేతితో తయారు చేసిన రాఖీని ప్రధాని చేతికి కట్టి, ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆమె అనుకుంటున్నారు. ఈ పండుగ కోసం సిద్ధమవుతూ ప్రధాని ఆరోగ్యం బాగుండాలని, దేశానికి సేవలు కొనసాగించాలని తాను ప్రార్థిస్తున్నానని ఆమె తెలిపారు. ఆయన నాలుగోసారి కూడా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు.

## చేనేతలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్



అమరావతి: చేనేతలకు ఏపీ సర్కార్ శుభవార్త తెలిపింది. చేనేత రంగానికి ఊతమిచ్చేలా, నేతన్నలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో నిన్న సీఎం సమీక్ష నిర్వహించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగమని, దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు, అలాగే పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని నిర్ణయించింది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయాలతో చేనేత రంగం పుంజుకుంటుందని, తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ (పొదుపు నిధి) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక



ఢిల్లీ: రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అదే సమయంలో తమ దేశం రష్యా నుంచి చేస్తున్న దిగుమతులపై మాత్రం ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చారు. రష్యా నుంచి అమెరికా కూడా యురేనియం, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందన్న భారత్ వాదనపై స్పందిస్తూ, "ఆ విషయం గురించి నాకు ఏమీ తెలియదు. దానిపై నేను ఒకసారి చెక్ చేయాలి" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని, లేదంటే భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు (సుంకాలు) పెంచుతామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. "రాబోయే 24 గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. రష్యా యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా, ఐరోపా దేశాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. ఒకవైపు భారత్‌ను విమర్శిస్తూనే, మరోవైపు అమెరికా స్వయంగా రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్, పల్లాడియం, ఎరువులు, రసాయనాలు వంటి కీలక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని భారత్ ఎత్తి చూపింది. ఈ నేపథ్యంలోనే ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పైవిధంగా స్పందించారు. తమ దేశ జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల కారణంగానే తాము రష్యా నుంచి చమురు కొనాల్సి వస్తోందని గుర్తు చేసింది. ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు తొలుత అమెరికాయే తమను ప్రోత్సహించిందని కూడా భారత్ వాదించింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ ట్రంప్ వ్యాఖ్యలు వాణిజ్యం, ఇంధన భద్రత, భౌగోళిక రాజకీయాల మధ్య ఉన్న సంక్లిష్టతను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

## వడ్డీ రేట్ల కోతకు ఆర్బీఐ బ్రేక్..

### అమెరికా టారిఫ్‌ల భయంతోనే కీలక నిర్ణయం!

ఢిల్లీ: భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించనున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆచితూచి అడుగు వేసింది. వరుసగా మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించిన కేంద్ర బ్యాంకు, ఈసారి మాత్రం కోతలకు బ్రేక్ వేసింది. రెపో రేటును 5.5 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఈ నెల 4న ప్రారంభమైన ఎంపీసీ సమావేశంలో దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఈ నెల 7 నుంచి భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌లు విధించనుండటం వంటి అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులు ఈ నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపాయి. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం జూన్‌లో 2.1 శాతానికి తగ్గి, ఆర్బీఐ లక్ష్యమైన 4 శాతం కంటే చాలా తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలని కమిటీ భావించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో ఆర్బీఐ మొత్తం 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించిన విషయం తెలిసిందే. పండుగల సీజన్‌కు ముందు గృహ, ఎంఎస్‌ఎంఈ, రిటైల్ రంగాల్లో రుణాలకు డిమాండ్ పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధికి ఊతమివ్వాలనే లక్ష్యంతో ఆ కోతలు విధించారు. గత మూడు కోతల ప్రభావం మార్కెట్‌పై ఏ మేరకు ఉందో అంచనా వేసేందుకే ఈసారి విరామం తీసుకున్నట్లు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిని అవలంబిస్తామని, బాహ్య ఒత్తిళ్ల నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడుకుంటూ దేశీయ డిమాండ్‌కు మద్దతు ఇస్తామని ఆర్బీఐ స్పష్టం చేసింది. భవిష్యత్తులో పరిస్థితులను బట్టి అవసరమైతే మరిన్ని కోతలకు అవకాశం ఉందని సంకేతాలిచ్చింది.

## సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

## కేసీఆర్ చెప్పినట్టుగానే జాగృతి ముందుకెళ్లింది

హైదరాబాద్: బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్కృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు. తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో జాగృతి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. ఈ ధర్నా వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్ మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అన్ని పార్టీల నేతలకు ప్రభుత్వం లేఖలు రాయాలని చెప్పారు. ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు. జాగృతిలోకి వచ్చేందుకు ఎంతో మంది రెడీగా ఉన్నారని... తమకు అన్ని వర్గాల మద్దతు ఉందని చెప్పారు.

## ఏపీ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ నెల 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆదేశించారు. ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించకముందే... ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఆయన సూచనను మెచ్చుకున్న చంద్రబాబు... ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేబినెట్ భేటీ అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలపై మాట్లాడారు. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని చంద్రబాబు అన్నారు. ఏపీపై పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు ఎంతో కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలికగా అంగీకరించలేదని తెలిపారు. వైసీపీ హయాంలో సింగపూర్ కు వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని మండిపడ్డారు. మరోవైపు నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు కేటాయించిన బార్లకు బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు.

## బీసీ బిల్లును ఆమోదించే వరకూ మా పోరాటం

ఢిల్లీ: దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "రాహుల్ గాంధీ ఆశయం మేరకు మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తెచ్చాం. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించాం. అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతిని కోరుతున్నాం. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని అపాయింట్‌మెంట్ కోరాం. ఇప్పటి వరకూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదు. మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి చేశారని మా అనుమానం. బిల్లును ఆమోదించే వరకూ మా పోరాటం కొనసాగుతోంది." అని రేవంత్ స్పష్టం చేశారు.

## మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా?

మొదటి పేజి తరువాయి



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరామని... అయితే, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని చెప్పారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు..

చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# సాధారణ బదిలీల్లో సచివాలయం సిబ్బందిని సన్మానించిన మన్నం రమణయ్య



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో సచివాలయంలో బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బందిని సన్మానించి ఆ కార్యక్రమంలో మాట్లాడుతున్న కంబాల దీన్నే టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి మాకు చేసిన సేవలో మర్చిపోని రానివ్వని మా పంచాయతీ కు మీరు చేసిన సేవలు గుర్తించుకుంటూ మునుముందు కూడా మీరు అక్కడికి వెళ్లిన ప్రదేశంలో కూడా ఇలాగే ప్రజలు మనన్నులు పొందాలని అక్కడ నాయకుల ద్వారా ఇలాగనే సన్మానాలుచేయించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రస్తుతం వచ్చిన కంబాల దీన్నే నూతన సచివాలయం సిబ్బందికి కులం చూడము మాత్రం చూడడం అనే ఉగ్ర గారి ఎమ్మెల్యే గారి ఆదేశంతో ప్రతి ఒక్కరూ పంచాయతీ ప్రజలకు నాయకులతో సంబంధం లేకుండా సేవ చేయాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పామూరు కస్టర్ 11కో కన్వీనర్ గొల్ల వీరబాబు కంబాల దీన్నే గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శి 2 ఏలూరి నరసింహారావు మరియు గ్రామ సెక్రెటరీ హరి నారాయణ మాజీ సన్మాన గ్రహీతలు డాక్టర్ సిద్దయ్య గారు వెల్ఫేర్ బ్రహ్మయ్య గారు అగ్రికల్చర్ రమేష్ గారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటరత్నం గారు సర్వేర్ హేమంత్ గారు గారు ప్రస్తుతడిజిటల్ అసిస్టెంట్ గౌస్య బేగం అగ్రికల్చర్ రామ శారద గారు వీఆర్వో దుద్దుకూరు శ్రీనివాసులు సర్వేర్ నాగరాజు వెల్ఫేర్ ఓంకారం గారు కరెంటు లైన్ మెన్ షేక్ సుభాని గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవాలలో పాల్గొన్న...
### కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం పడమట కట్టకింద పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవం సందర్భంగా గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లిపాలు అవసరం యొక్క ప్రయోజనాలపై అవగాహన ప్రాముఖ్యతలను కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు గట్ల కొండారెడ్డి, వెంకట కొండారెడ్డి, బోనం నారాయణ, అంగన్వాడి సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ముంగిట ఓటమి భయంతో బరితెగించి నల్లగొండువారిపల్లెలో బీసీ నేత,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ఆర్‌సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు పార్టీ నాయకుల మీద టీడీపీ వారు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు..జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో మా నాయకుల మీద దాడి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రజలకు ఏమి చేయాలి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన నడిపిస్తున్నారు కూటమి ప్రభుత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి దిగడం దారుణమని, ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా? అని ఆయన ప్రశ్నించారు.వాహనాలు ధ్వంసం చేసి,పెట్రోల్ పోసి నిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారంటూ ఆయన మండిపడ్డారు.పులివెందుల లో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## దళితవాడపై దాడి విషయంలో అట్రాసిటీ కేసు నమోదు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంతెల్లగుంటలోప్రేమ వ్యవహారమైదళితవాడపై అగ్ర వర్ణాల వారుజరిపినదాడి విషయంలోమంగళవారంరాత్రి ఎస్సీ,ఎస్టీఅట్రాసిటీకేసునమోదు చేసినట్లు బిట్రగుంట ఎస్సైనక్కా ప్రభాకర్ తెలిపాదు.తెల్లగుంట దళితకాలనీకిచెందినయువకుడు సిద్దనపాలెం బీసీ సామాజిక వర్గానికిచెందినయువతిప్రేమ వివాహంచేసుకునిమేజర్లయిన తమకురక్షణకల్పించమనిజిల్లా ఎస్పీని కలిశారు.సమీపదిశా పోలీస్ స్టేషనుకువారిపెద్దలను పిలిపించికౌన్సిలింగ్ నిర్వహించినఅనంతరం పోలీసులుపంపివేశారు.ఆక్రమంలోసిద్ధంపాలానికిచెందిన సుమారు30మంది మారణాయుధాలతో తెల్లగుంట దళితవాడపైదాడి చేసి,కులంపేరుతోదూషించారని,పిల్లలు, మహిళలపైవిచక్షణా రహితంగా దాడి చేశారని బిట్రగుంట పోలీసులకు ఇచ్చినఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 77/ 25 ఎస్సీఎస్టీ అమ్మెండ్మెంట్ యాక్ట్ 2015 గాఅట్రాసిటీకేసు నమోదయింది.బాధితదళిత కుటుంబాలనుబుధవారంసిపిఎం పార్టీనాయకులుతాళ్లూరు మాల్యాద్రి,తుమ్మలవెంకయ్య, రాధాకృష్ణపరామర్శించి దళితులపైదాడిఅమానుషమని, పోలీసులు కేసున మోదుచేసి చేతులుదులుపుకోకుండాబాధిత కుటుంబాలకు న్యాయంచేయాలని డిమాండుచేశారు.

## అంతిమయాత్రలో జనాజాడోరీ మోసిన కావలి ఎమ్మెల్యే



(శుభోదయం న్యూస్) కావలి: కావలిపట్టణం 10వవార్డు కసాయివీధికి చెందిన ముస్లింమత పెద్ద మౌలానాషేక్ గులాంరసూల్అనారోగ్యంతోఅకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి వారి భౌతికఖాయాన్ని దర్శించినివాళు లుఅర్పించారు.వారికుటుంబసభ్యులకు తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమం లోఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతిమ యాత్రలోజనాజా: డోరీ మోశారు. కసాయివీధి లోనిమసీదు వద్ద నుండివైకుంఠ పురంలో నిస్మశానం వరకువెంటవెళ్లి చివరిఘట్టంపూర్తి అయ్యేవరకుఉండిగులాం రసూల్ పై తనకున్న ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎంతో మందికివిద్యాబుద్ధులునేర్పిన వ్యక్తి రసూల్ అని, ఆయనలేనిలోటు తీర్చలేనిదనితెలిపారు. ఆయన బాటలో అందరూనడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునముస్లింనాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# మా ఇళ్లను రక్షించి మాకు న్యాయం చేయండి
### తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన బాధితులు



నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు శుభోదయం న్యూస్ ( సైదాపురం ): సైదాపురం మండలంలోని చీకవోలు పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 307 - 2బి లో 1990 సంవత్సరం నుండి నివసిస్తున్నాము. సదరు గ్రామానికి 1999వ సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి గారు ఎరుకల మరియు యానాది కులస్తులకు 70 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి నారు. అప్పటినుండి ఇక్కడే జీవిస్తున్నాము. మా మీద అగ్రవర్ణాల వారు దురాగతాలకు మమ్మల్ని బలి చేస్తూ మా ఇళ్లను తొలగించాలని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు వారి నుండి మమ్మల్ని మా ఇళ్లను కాపాడవలసినదిగా ఆల్ ఇండియా ఎస్.టి హక్కుల సమితి అధ్యక్షులు ఇట్టా వెంకటేశ్వర్లు గారు పై గ్రామస్తుల ఇళ్లను తొలగించవద్దని బుధవారం తాసిల్దార్ సుభద్ర కు అర్జీ సమర్పించినారు. మా ఇల్లు తొలగిస్తే మేము ప్రాణ త్యాగానికైనా వెనుకాడ బోమని ఆ సంఘ నాయకులు తెలియజేసినారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్)బాపట్ల : నియోజకవర్గ పర్యటనకి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,

## రహదారి పనుల పురోగతిని పరిశీలించిన
### ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్) : ఎర్రగుంటపల్లి - కొల్లివారిగూడెం వరకు ఆర్ అండ్ బి రహదారి పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఇటీవల కొంతకాలంగా నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన శాసనసభ్యులు రోషన్ కుమార్ బుధవారం మధ్యాహ్నం యర్రగుంటపల్లి నుంచి కొల్లివారిగూడెం వరకు రు. 3 కోట్ల తో నిర్మిస్తున్న ఎర్రగుంటపల్లి -లక్ష్మీపురం రోడ్డు పనులను నేరుగా పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి
### డి.ఎస్.పి నరసింహమూర్తి



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండపాలు, పందిళ్ల ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని డీఎస్పీ నర్సింహా మూర్తి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం విలేకరుల సమావేశం లో నియమ నిబంధనలు తెలియజేశారు. పట్టణంలో 30 యాక్ట్ అమల్లో ఉందని సభలు సమావేశాలు నిర్వహించడానికి పోలీసుల అనుమతి తప్పనిసరి అని తెలియజేశారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాల వద్ద భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు.మండే స్వభావం కలిగిన వస్తువులను ప్రతిమల దగ్గర ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీజే సౌండ్ సిస్టమ్, లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలను చందాల పేరిట వేధించితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, ఈ సమావేశంలో ఒకటో పట్టణ సీఐ గోపి, తొట్టంబేడు సిఐ తిమ్మయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో జరిగే సారథ్యం సభను విజయవంతం చేద్దాం




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు ( శుభోదయం న్యూస్): ఆగస్టు 12వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నిర్వహించే సారథ్యం ర్యాలీ,బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పిలుపునిచ్చారు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సరస్వతి ఆడిటోరియం నందు బుధవారం నియోజకవర్గ బీజేపీ కార్యకర్తలు,నాయకులు,బూత్ కమిటీ సభ్యులుతో సారథ్యం ర్యాలీ విజయవంతం చేయాలని విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ, శక్తీ కేంద్రాల కమిటీలు, వివిధ మోర్చాల కమిటీలు, మండల కమిటీలు, మండల ఇంచార్జీలు,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆగస్టు 12వ తేదీన తిరుపతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నిర్వహించే భారీ ర్యాలీ మరియు సభను విజయవంతం చేయాలని నాయకులను కోరారు.తిరుపతిలో జరుగు సారథ్యం సభలో బిజెపి నాయకులంతా పాల్గొని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ప్రజా ప్రతినిధుల్లా తీర్చిదిద్దే విధంగా ఈ సభలు దోహదపడతాయని అశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తిరుపతిలో జరిగే భారీ ర్యాలీని,సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర సభ్యురాలు శ్రీమతి కంద్రిగ ఉమ, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, స్పోక్స్ పర్సన్ కొండేటి గోపాల్, మండల ఇంచార్జీలు తలారి నాదముని రెడ్డి, ఎం వి ఎస్ ప్రసాద్, అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, ఆర్. హరీష్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి కమిషనరుగా భవానీప్రసాద్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనరుగా పి.భవానీప్రసాద్ ను నియమిస్తూ ఆ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది మంది కమిషనర్లను బదిలీ చేశారు. ఇందులో భాగంగా వెలగపూడి డీఎంఏ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసరుగా బాధ్యతలు చూస్తున్న భవానీ ప్రసాద్ ను శ్రీకాళహస్తికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇక్కడ కమిషనరుగా పని చేస్తున్న గిరికుమార్ రెండు నెలల కిందట ఉద్యోగ విరమణ చేశారు. దీంతో అప్పటి నుంచి ఇన్ చార్జి కమిషనరుగా డీఈ సంజీవకుమార్ వ్యవహరించే వారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి ప్రభుత్వం రెగ్యులర్ కమిషనరును నియమించింది.

# ఉచిత కంటి అద్దాల పంపిణీ



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): విద్యా ప్రకాశానందగిరి స్వాములవారి చేతుల మీదుగా ప్రారంభమైన శ్రీ భక్త కన్నప్ప కంటి హాస్పిటల్లో నిరంతరం కంటికి సంబంధించిన ఉచిత మందులు, ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నారు, బుధవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు గరికపాటి రమేష్ చేతుల మీదుగా కంటి ఆపరేషన్ చేయించుకున్న 35 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో జయచంద్రప్ప, హాస్పిటల్ నర్స్ లు, స్టాఫ్ పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సిక్కిం ముఖ్యమంత్రి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాగ్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, ఏఈవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ వలయంలో జయరాంరావు వీధి
### డాక్టర్ ఉమేష్ రావు



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు లేకపోవడంతో పాటు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల యొక్క రద్దీ పెరగడంతో శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాంరావు వీధి ట్రాఫిక్ వలయంలో చిక్కుకొని అటు వాహదారులు,పాదచారులు మరియు స్థానిక దుకాణ యజమానులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా పెద్ద మశీదు వీధిలోని ఒక బిరియాని విక్రేత, ఒక శాఖాహార భోజన మెస్ మరియు ఇతర మోటారు వాహనాల దుకాణాల వద్దకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలను నడిరోడ్డుపైనే పార్క్ చేయడం వలన తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది.అలాగే, జయరాంరావు వీధి ప్రధాన రహదారిలో ఉన్న యస్బీఐ మెయిన్ బ్రాంచ్, ఎల్ఐసి కార్యాలయాల వద్ద వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ వలన అటు పాదచారులు, ఇటు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారులపై అస్తవ్యస్త పార్కింగ్ కు కారణమవుతున్న వ్యాపార, వ్యాపారేతర సంస్థల యజమానులకు తగు సూచనలు ఇచ్చి, ప్రజా జీవనానికి అంతరాయం కలగకుండా చూసుకోవడం వారి కనీస బాధ్యత అన్న విషయాన్ని వారికి తెలియపరచగలరని విన్నవిస్తున్నాను. అని ఈ సందర్భంగా తెలియజేశారు. అధికారులు చొరవ తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అన్నారు.

## ఎందుకీ రౌడీ రాజకీయాలు? : వైఎస్ జగన్
### సీఎం చంద్రబాబుపై 'ఎక్స్' వేదికగా వైఎస్ జగన్ ధ్వజం
### ఏం పాపం చేశారని మా పార్టీ నాయకులపై దాడి చేశారు?
### ఒక జడ్పీటీసీ కోసం ఇంతలా దిగజారాలా?
### ఈ అంశాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం
### అన్యాయాలన్నీ వడ్డీతో సహా తిరిగి చుట్టుకుంటాయి



అమరావతి: పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో సీఎం చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రౌడీ రాజకీయాలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. పులివెందుల మండలం నల్లగొండు వారిపల్లెలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్, వేముల మండల పార్టీ పరిశీలకుడు వేల్పుల రామలింగారెడ్డిపై టీడీపీ మూకలు హత్యాయత్నానికి పాల్పడ్డాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రయాణిస్తున్న కారును ధ్వంసం చేసి రమేశ్‌యాదవ్, రామలింగారెడ్డిను తీవ్రంగా గాయపరిచారన్నారు. ఏం పాపం చేశారని దాడి చేశారు? ఎందుకు ఇలా గాయపరిచారు? అని 'ఎక్స్' వేదికగా వైఎస్ జగన్ నిలదీశారు. ఈమేరకు బుధవారం తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. 'మంగళవారం సాయంత్రం పులివెందులలో జరిగిన మరో ఘటనలో.. ఓ వివాహానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులపై ఫంక్షన్ హాల్‌లోనే టీడీపీ వాళ్లు దాడి చేశారు. ఈ ఘటనలో అమరేశ్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లివారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్‌రెడ్డి తదితరులను కూడా దారుణంగా కొట్టారు..' అని పేర్కొన్నారు. 'ఇప్పటివరకూ దాదాపు 100 మందికిపైగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను బైండోవర్ చేశారు. ఇంకా చాలామందిని బైండోవర్ చేసి నిర్బంధించాలని యత్నిస్తున్నారు. ఇంత బరి తెగించి దాడులు చేసిన టీడీపీ వారిపై కేసులు లేవు. అరెస్టులు కూడా లేవు. టీడీపీ నుంచి ఒక్కరిని కూడా బైండోవర్ చేయలేదు' అని ధ్వజమెత్తారు. 'మా పార్టీకి చెందిన నాయకుడిని బెదిరించి, భయపెట్టి తమవైపు లాక్కుని.. ఆ పార్టీ మారిన వ్యక్తితో తప్పుడు ఫిర్యాదు ఇప్పించారు. దాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి, మరో కార్యకర్త గంగాధర్‌రెడ్డిపై పోలీసులు మరో తప్పుడు కేసు పెట్టారు..' అని మండిపడ్డారు. 'పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి చంద్రబాబు ఆదేశాల మేరకు ఒక పథకం ప్రకారం కుట్రలు చేస్తూ ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో హింసను రాజేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ ఎన్నిక జరగకూడదని... వైఎస్సార్‌సీపీకి చెందిన కార్యకర్తలు, నాయకులెవరూ తిరగకూడదని పోలీసులను ఉపయోగించుకుని చంద్రబాబు ఈ అరాచకాలన్నీ చేయిస్తున్నారు..' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒకవైపు అక్రమ కేసులు, అరెస్టులు, బైండోవర్లతో పోలీసులు మా పార్టీ నాయకులను, కార్యకర్తలను బెదిరిస్తుంటే మరోవైపు టీడీపీ గ్యాంగ్‌లు టార్గెట్ చేసి దాడులకు పాల్పడుతున్నాయి. ఈ గ్యాంగ్‌లు దాడులు చేసేందుకు వీలుగా ఉద్దేశ పూర్వకంగానే పోలీసులు ప్రేక్షక పాత్రను పోషిస్తున్నారు. రెండు రోజులుగా వరుసగా దారుణ ఘటనలకు కారకులైన వారిలో ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ ప్రాంత డీఐజీ ఈ కుట్రను అమలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఒక జడ్పీటీసీ స్థానం కోసం చంద్రబాబు ఇంతగా దిగజారిపోతారా?' అని వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. 'పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో శాంతి భద్రతలు దిగజారడంతో పాటు పోలీసులు టీడీపీకి కొమ్ముకాయడం, వ్యవస్థలను నీరుగార్చడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ అంశాన్ని గవర్నర్ దృష్టికి తెస్తామని ప్రకటించారు. చంద్రబాబు రౌడీ రాజకీయాలను పులివెందుల సహా రాష్ట్ర ప్రజలు ఎవరూ సహించరని, ఆయనకు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. 'ఎల్లకాలం మీ ప్రభుత్వమే ఉండదు. కళ్లు మూసి తెరిచేసరికి మరో మూడేళ్లు అయిపోతాయి. ఆ తర్వాత మీరు చేసిన ఈ అన్యాయాలన్నీ వడ్డీతో సహా తిరిగి చుట్టుకుంటాయని గుర్తుపెట్టుకోవాలి' అని హెచ్చరించారు.

## ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యులతో సమావేశం నిర్వహించిన డి ఎం హెచ్ ఓ



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి కార్యాలయంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అధ్యక్షతన నంద్యాల జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆగస్టు 12వ తేదీ జరగబోయే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. భోజనం అనంతరం విద్యార్థులకు ఇచ్చేటువంటి ఆల్బెండజోలు మాత్రలు నమిలి చప్పరించి మింగించవలసిందిగా తెలియజేశారు. నులిపురుగులు నివారణ మాత్రను విద్యార్థులకు ఇవ్వడం వలన విద్యార్థులు ఉన్నటువంటి రక్తహీనతను తొలగించవచ్చని అలాగే విద్యార్థులు మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత మరియు ఆటలు ఆడిన తర్వాత చేతులను శుభ్రం పరచుకోవాలని ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ స్కూల్ యాజమాన్య కమిటీ బాల మద్దిలేటి,ప్రెసిడెంట్ మరియు భాస్కర్ జనరల్ సెక్రెటరీ, దస్తగిరి జిల్లా అడ్వైజర్, రమణయ్య గౌడ్ టౌన్ ట్రెజరర్ వరప్రసాద్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రోగ్రాం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్ మున్సిపాలిటీ బస్టాండ్ సమీపంలో డ్రైనేజ్ శంకుస్థాపన....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో డ్రైనేజ్ శంకుస్థాపన కార్యక్రమం లో బద్వేల్ టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి , భోజ్జా రోషన్న చేతుల మీదుగా జరిగింది.



ఈ కార్యక్రమం లో బద్వేల్ టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వెంగలిరెడ్డి, కాంట్రాక్టర్ చంద్రరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్, ముస్లిం మైనారిటీ బిగ్ బాస్, ఎస్ఎం బాషా, అలంగీర్, టీడీపీ 35 వ వార్డు ఇంచార్జి తుద్మిటల వెంకటసుబ్బయ్య,నరసింహ నాయుడు, 16 వ వార్డు టీడీపీ ఇంచార్జి లకిడి విజయ్,టీడీపీ నాయకులు కొంకుల రామకృష్ణ, 9 వార్డు టీడీపీ ఇంచార్జి మస్తాన్ బాబు,జెట్టిబోయిన సింగరయ్య, గనుమంతు రాజేష్, గంట వెంకటయ్య, శేఖర్ రెడ్డి తెలుగు యువత నాయకులు కొంకుల రవి, బద్వేల్ నియోజకవర్గం యువత ఉపాధ్యక్షులు మనోజ్,బుడిగి రామసుబ్బారెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పులివెందులలో జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో ఈరోజు పులివెందుల మండలం . కణం పల్లి గ్రామంలో జెడ్పిటిసి అభ్యర్థి. తుమ్మల హేమంత్ రెడ్డి మద్దతుగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారు జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి మాజీ మంత్రివర్యులు రామ సుబ్బారెడ్డి గారు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు.మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వేంపల్లి ఎంపీపీ రవి ప్రకాష్ రెడ్డి. వై ఎస్ ఆర్ సి పి నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి.మాజీ బద్వేల్ జెడ్పిటిసి బి రామసుబ్బారెడ్డి. వైసీపీ నాయకులు జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారు ఎన్ని ప్రలోభాలకు పాల్పడిన జనం జగనన్న వెంటే .జడ్పిటిసి అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి విజయం తథ్యం అని అక్కడి ప్రజలే చెప్తున్నారు. అని అన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవం...





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు శ్రీ మాతా గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో స్వామి వారి యొక్క మునిమనమలు పాల్గొని స్వామివారి కల్యాణం మహోత్సవం తిలకిస్తున్నారు... భక్తులు ఎక్కువమంది పాల్గొని స్వామివారి యొక్క ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది

## గోపవరంమండలంలో రి సర్వే గురించి ప్రజలతో చర్చిస్తున్న ఎమ్మార్వో...




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): గోపవరం మండలం ఎన్ రామాపురం గ్రామ రీ సర్వే భూముల ప్రాజెక్టు రీ సర్వే పూర్తి అయిన భాగంగా రాచాయిపేట గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామంలో సభ నిర్వహించడం జరిగింది.. కావున గ్రామ సర్వే గురించి ,తప్పులు ఒప్పులు ,సరిచేసుకునుటకు కొన్ని సూచనలు మరియు సలహాలు అధికారులు వివరించారు . గోపవరం తాసిల్దారు ఆధ్వర్యంలో మండల సర్వేలు మరియు ఆర్ ఎస్ డి టి, వీఆర్వోలు గ్రామ సర్వేలు హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన దాడి అప్రజాస్వామ్యం

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటసుబ్బయ్య..



రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ) : పులివెందుల నియోజకవర్గంలో ఈనెల 12 న జరిగే జడ్పిటిసి ఉప ఎన్నికల కోసం పులివెందుల మండలం నల్ల గొండువారి పల్లెలో చేస్తున్న ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి నాయకులపై, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన చేసిన దాడి అప్రజాస్వామ్యమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు కొలమానమని కూటమి నేతలు అందుకు భిన్నంగా ప్రవర్తించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. నేతలు ఎవరికి వారు ప్రచారం చేసుకోవాలని అంతిమంగా ప్రజల తీర్పును గౌరవించాలే తప్ప ఇటువంటి భౌతిక దాడి హేయమన్నారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. కూటమి నేతలు భౌతిక దాడులతో ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి ప్రజలలో చులకన కావద్దన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలలో మొదలైన వ్యతిరేకతను అణచివేయడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారనన్నారు. పోలీస్ అధికారులు ఇటువంటి వాటిని తీవ్రంగా పరిగణించి ప్రజాస్వాన్ని కాపాడాలని కోరారు.

## స్కూల్ విలీనంపై గ్రామస్తులు నిరసన




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) శ్రీకాళహస్తి రూరల్ మండలం, వేదం గ్రామంలోని పెద్దమిట్ట కండ్రిక ప్రాథమిక పాఠశాలను మూసివేయడంపై గ్రామస్థులు, తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలకు వెళు_న్నారు. పాఠశాలను మూసివేయడం వలన తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని, ఇది తమకు చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి తెరవాలని వారు డిమాండ్ చేశారు.



ప్రస్తుతం పాఠశాల మూసివేయడం వలన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలను పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల ఛైర్మన్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలను మూసివేయడానికి గల కారణాలను అధికారులు స్పష్టంగా తెలపలేదని, తమ పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పాఠశాల పునఃప్రారంభం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్) : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్.హాస్పిటల్ సూపర్నెంట్ మరియు సిబ్బందితో సమీక్ష.సమావేశం నిర్వహించి గత నెల కాలంలో చేయవలసిన పనులు ఎంతవరకు జరిగాయి ,అలాగే వచ్చే నెల రోజులు ఏం చేయాలి అనేటువంటి విషయాలపైన చర్చలు జరిపి కార్యాచరణ రూపొందించారు, ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కూటమి ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, కమిటీ సమావేశానికి హాజరవటానికి ముందు హాస్పిటల్ కి వివిధ సమస్యలతో హాస్పిటల్ కి వచ్చినటువంటి వారిని ఇక్కడ ట్రీట్మెంట్ అంతా బాగానే జరుగుతుందా ? ఎలాంటి సమస్య ఉన్నా,తన వద్దకు నేరుగా వచ్చి కంప్లైంట్ చేయవచ్చునని చెప్పిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

## ది అడ్వకేట్ బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోలీసు వారికి న్యాయవాదులకు వాలీబాల్ పోటీలు



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్) : ఏలూరు జిల్లా స్థానిక జంగారెడ్డిగూడెంలో 2025 - 2026 కు గానూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలు కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పోలీస్ వారికి న్యాయవాదులకు జరిగిన వాలీ బాల్ లో న్యాయవాదులు విన్నర్స్ గా పోలీస్ టీం రన్నర్స్ గా నిలిచారు విన్నర్స్ టీం సభ్యులు పాశం ప్రతాప్ కొల్లూరు సతీష్ మోదేపల్లి నాగులు భాషా శ్యాంబాబు జువ్వాల బాబ్జి వింజమూరి కిరణ్ కిషోర్ ఓగిరాల సర్వేశ్వ రావు.

## తొట్టంబేడు నూతన ఎస్సైగా.. బలరాం



తొట్టంబెడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : తొట్టంబేడు మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కే . బలరాం బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రామాంజనేయులు వి.ఆర్ కు బదిలీ కావడం జరిగింది. నూతన ఎస్సైగా కే బలరాం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘ ఉంచడం జరుగుతుందని,చోరీల నియంత్రణకు, పేకాట, కోడి పందాలు తదితరాల నియంత్రణపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడమే తన ప్రధాన లక్షణమని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల పోస్టర్స్ ఆవిష్కరించిన జై గౌడ ఉద్యమ నాయకులు



(శుభోదయం న్యూస్) గుంటూరు జిల్లా:10 ఆగస్టు 2025 న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మహారాజ్ పాపన్న గౌడ్ 375వ జయంతి జాతీయ వారోత్సవాలకు గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు " కొలకలూరు ఎంపీటీసీ-1 వీరమల్లు దేవిక గౌడ్ - జై గౌడ్ ఉద్యమం తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్లు కార్తీక్ గౌడ్" ఆధ్వర్యంలో గౌడ కులస్తులు గౌడ సంఘం నాయకులు జై గౌడ్ ఉద్యమం నాయకులు అందరూ కలిసి వాల్ పోస్టర్లు, పాంప్లెంట్లు ఆవిష్కరించి అందరిని ఆహ్వానించటం జరిగింది.

## తిమ్మాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో తిమ్మాపురం గ్రామం నందు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి మూడు సెంటర్లో అంగన్వాడీ కార్యకర్తలు జి సుహాసిని దొడ్డ రామలక్ష్మి కుమారి మరియు కోడి రాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి, ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని ఆమె అన్నారు, బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాపినట్లైతే ఒక బలమైన రోగనిరోధక టీకా వంటిదని ఆమె అన్నారు, ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని బిడ్డకు అందిస్తుందని బిడ్డపై తల్లికి ప్రేమ పెరుగుతుందని ఆమె అన్నారు, అంగన్వాడీ కార్యకర్త జి సుహాసిని మాట్లాడుతూ మేము ప్రతి గర్భవతికి, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు బీసీసీ మెటీరియల్ ద్వారా వారికి అందిస్తున్నామని బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె అన్నారు, అంగన్వాడీ కార్యకర్త డి రామ లక్ష్మి కుమార్ మాట్లాడుతూ బాలింతలు గర్భవతులు కచ్చితంగా ఆకుకూరలు కాయగూరలు తగినంత మోతాదులో ఆహారముగా తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించానీ ఆమె అన్నారు, అంగన్వాడీ కార్యకర్త కోడి రాణి మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ముఖ్యమన్నారు, తల్లిపాలు కేవలం ఆహారం మాత్రమే కాదని అవి ప్రేమ పరిరక్షణ ఆరోగ్యం భద్రత అన్నింటి సంకేతమని ఆమె సందర్భంగా అవగాహన కల్పించింది, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ ఏఎన్ఎం వాలీబాయి, హెల్త్ వర్కర్ వెంకటేశ్వర రెడ్డి , సచివాలయ మహిళ పోలీస్ అనంతలక్ష్మి బాలింతలు గర్భవతులు ప్రజలు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం పొలం పిలుస్తోంది కార్యక్రమం పెద్ద బొమ్మలాపురం మరియు బోడె నాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ




శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు, యర్రగొండపాలెం వారు శ్రీ వెంకట రమణ గారు పాల్గొని రైతులకు ప్రత్తి పంటలో సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలన్నిటిని ఈ -పంట డిజిటల్ సర్వే చేపించు కోవాలని, త ద్వారా రైతులకు పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో చైతన్య కుమార్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న. కదిరి పార్థసారథి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): శీలంవారిపల్లి లో బిసి బాలికల వసతి గృహములో ఫ్రెషర్స్ దేవేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కదిరి



బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొన్నారు.పార్థసారథి మాట్లాడుతూ విద్యార్దులు బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ , కెబిఆర్ వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, టి బాబురావు, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి,కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, ఇరగని మాధవ రావు,కన్నయ్య, ప్లస్ కళాశాల ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది'...

### రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వ కార్యక్రమంలో....

కనిగిరి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యారవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం పడమట కట్టకింద పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అన్నదాతకు అండగా నిలిచి రైతులు కావాల్సిన వ్యవసాయ, అనుబంధ శాఖల విషయలా తెలియజేస్తూ రైతు సమస్యలను అధిగమిస్తూ, అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం "పొలం పిలుస్తోంది"కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది అని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగపూర్ పర్యటనపై కేబినెట్‌లో చర్చ




అమరావతి : ఏపీ కేబినెట్ సమావేశంలో తన సింగపూర్ పర్యటనకు సంబంధించిన వివరాలను సిఎం చంద్రబాబు మంత్రులకు వెల్లడించారు. వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఏపీకి రానని చెప్పారు. సీడ్ క్యాపిటల్ లో భాగస్వామ్యం కాబోము అని తేల్చి చెప్పారు. అక్కడకు వెళ్లి సింగపూర్ మంత్రులను ఆనాడు జగన్ ప్రభుత్వ పెద్దలు బెదిరించారు.. కేసులు పెడతాం అని భయపెట్టారు. కానీ, పార్టనర్‌షిప్ సమ్మిట్ కు వాళ్లను రావాలని చెప్పాం.. సింగపూర్ తో స్నేహ సంబంధాలు కొనసాగించాలని చెప్పామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇక, ఆగస్టు 15 న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాలో.. మంత్రులు అందరూ పాల్గొనాలని సిఎం చెప్పారు. ఆ రోజు స్వాతంత్ర్యదినోత్సవం కావడంతో అందరు బిజీ గా ఉంటారు అని మంత్రులు చెప్పారు. అయినా సరే టైమ్ అడ్జస్ట్ చేసుకుని అందరు ఫ్రీ బస్సు కార్యక్రమంలో పాల్గొనాలని సిఎం స్పష్టం చేశారు. అలాగే బార్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించను అని సిఎం స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సులలో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక మునుపే.. ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించగా.. మంత్రి మనోహర్ చేసిన సూచన మంచిది అని సిఎం చెప్పారు. వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని, వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సిఎం చంద్రబాబునాయుడు సూచించారు.

# గాల్వాన్ లోయ వివాదం తర్వాత.. తొలిసారి చైనాలో పర్యటించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,:** ఈ నెల చివర్లో ప్రధాని నరేంద్ర మోడీ జపాన్, చైనా దేశాలను సందర్శిస్తారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం ఈ జపాన్ పర్యటన లక్ష్యం కాగా, చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొంటారు. ఆగస్టు 30న ప్రధాని మోదీ జపాన్‌కు బయలుదేరి వెళ్తారు, అక్కడ జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడాతో కలిసి భారత్–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడంపై చర్చించే అవకాశం ఉంది. దీని తర్వాత, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని టియాంజిన్ నగరంలో జరగనున్న ఎస్‌సిఓ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొంటారు. 2019 తర్వాత ప్రధాని మోడీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ భద్రత, ఉగ్రవాదం, వాణిజ్య సహకారం, బహుపాక్షిక సహకారం వంటి ముఖ్యమైన అంశాలపై ఎస్‌సిఓ సమావేశంలో చర్చించనున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం బ్రిక్స్ దేశాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో, బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపిస్తున్న సమయంలో ప్రధాని మోడీ ఈ పర్యటన ఆసక్తిగా మారింది. ఈ పరిస్థితిలో, ప్రధాని మోడీ ఈ పర్యటన వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. జూన్ ప్రారంభంలో, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాలోని కింగ్‌డావోలో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌లతో అనధికారిక సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

# రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోడీని గద్దె దించుతాం



**హైదరాబాద్, :** బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కేంద్రంపై తీవ్రంగా మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, "బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోడీని గద్దె దించుతాం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలని కోరుతూ, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదించాలని రేవంత్ డిమాండ్ చేశారు. "బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. నాలుగు నెలలుగా రాష్ట్రపతి దగ్గర కూడా ఈ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. అపాయింట్‌మెంట్ ఇవ్వమని కోరినా, రాష్ట్రపతి ఇప్పటివరకు సమయం కేటాయించలేదు," అని ఆయన విమర్శించారు. టెలంగాణలో కులగణన చేపట్టడం రాహుల్ గాంధీ సూచన మేరకే జరిగిందని రేవంత్ తెలిపారు. "రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం 42 శాతం బీసీ కోటా బిల్లు తెచ్చాం. ఈ కోటా సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం," అని స్పష్టం చేశారు. కేంద్రం బిల్లులను ఆమోదించాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 6న జంతర్ మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు, పార్టీలోని బీసీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది.

# ఫిజిక్స్ చూసి పెళ్లిళ్లు .. కెమిస్ట్రీ బాగోలేదని విడాకులు తీసుకుంటున్నారు..



**న్యూఢిల్లీ,:** విజయవాడలో వల్లూరు శ్రీమన్నారాయణ అభినందన సభలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉండే రాజకీయాలు, రాష్ట్రంలో ఉండే పరిణామాలపై ప్రజలు ఆలోచన చేయాలి.. రాజకీయ నాయకుల నడవడిక, పని తీరును ప్రజలు గమనిస్తుండాలి.. ఎప్పుడూ ఆదర్శంగా, క్రమశిక్షణతో నమ్మిన సిద్దాంతం కోసం పని చేయాలని సూచించారు. జట్కా బండి పైన తిరిగి అద్వానీ, వాజ్ పాయ్ ప్రచారం చేసేవారు.. లా చదువుకుని, జన సంఘ్ పట్ల ఆకర్షితుడై, ఆ తరువాత బీజేపీ కోసం శ్రీమన్నారాయణ పని చేశారని గుర్తు చేశారు. ఎన్నికలలో పోటీ చేయకుండా, పదవులు ఆశించకుండా ఆయన పార్టీ కోసం పని చేశారు.. మన ప్రవర్తన చూసి మన పార్టీ పై నమ్మకం కలిగించాలి.. మన మాట, మన పని, మనం చేసే సాయమే నాయకుడిగా ఎదిగేలా చేస్తుందని వెంకయ్యానాయుడు వెల్లడించారు. అయితే, ఇప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి ఏర్పాడిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. బస్సుల రాకపోకల తరహాలో.. రాజకీయ నాయకుల రాకపోకలు అని వారి వివరాలు ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో సరైనా కారణం ఉంటేనే నాయకులు పార్టీ మారేవారు.. కానీ, ఇప్పుడు డైపర్లు మార్చినంత ఈజీగా పార్టీ మారుతున్నారు అని మండిపడ్డారు. ఒక పార్టీని నమ్మితే ఆ పార్టీ కోసం పని చేసేవారే నిజమైన నాయకుడు.. రాజకీయ నాయకులకు సమయ పాలన కూడా ఎంతో ముఖ్యం అన్నారు. ఇక, నేడు వివాహ వ్యవస్థపై కూడా నమ్మకం పోతుంది అని వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. మన కుటుంబ, వివాహ వ్యవస్థ చూసే ప్రపంచ దేశాలు గౌరవిస్తాయి.. ఫిజిక్స్ చూసి పెళ్లిళ్లు.. కెమిస్ట్రీ బాగోలేదని విడాకులు తీసుకుంటున్నారు ఇప్పుడు అని విమర్శించారు. ఏ పని అయినా ఇష్టపడి చేస్తే.. కష్టం అనేది ఉండదు.. ఎదుటి వారితో గౌరవ మర్యాదలు పాటిస్తే.. అదే గౌరవం మనకీ దక్కుతుంది అని తెలిపారు. ఎవరితోనైనా స్నేహం మన కనురెప్ప లాగా ఉండాలని సూచించారు. ఎప్పుడు అవసరం వచ్చినా కనురెప్ప లాగా ఆ కష్టానికి అడ్డంగా నిలబడాలని మాజీ ఉపరాష్ట్రపతి తెలియజేశారు.

# సరోగసీ రాకెట్.. లక్షల జాక్‌పాట్



మాతృత్వం! సృష్టిలోనే మహత్తరం. మాతృమూర్తి కావటం ప్రతి మహిళ గర్వకారణంగా భావిస్తుంది. ఎన్ని సిరిసంపదలు ఉన్నా బోసినవ్వుల పాపాయి ఇంటలేనిదే సంతృప్తి చెందలేరు. అలాగే పురుషుడికీ తండ్రి కావాలనే కోరిక ఉంటుంది. అయితే శారీరకమైన లోపాల కారణంగా గర్భధారణ జరగని సందర్భాల్లో ఆ దంపతుల మానసిక వేదనకు అంతు ఉండదు. అలాంటి వారికి మానసిక వేదనను దూరం చేసి, వారికి బిడ్డల్నిపొందే అవకాశం ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం వల్ల కలుగుతోంది. అందులో భాగమే సరోగసీ (అద్దె గర్భం) విధానం. ఆలస్యంగా పెళ్లి కావడం, భరించలేని ఒత్తిడులు, మానసిక ప్రశాంతత లోపించడం, తీరికలేని జీవనవిధానం, ఆహారపు అలవాట్లు ఇవన్నీ సంతాన వైఫల్యానికి దారితీసిన కారణాలే. అటువంటి పరిస్థితుల్లో సరోగసీయే శరణ్యమవుతోంది. అండకణాలు, వీర్యకణాలతో ఫలదీకరణం చెందించిన తరువాత ఆ అండాలను వేరే తల్లిగర్భంలో ప్రవేశపెట్టి సంతానాన్ని పొందడాన్ని సరోగసీగా పిలుస్తున్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే అద్దెతల్లుల గర్భాలద్వారా బిడ్డలను ప్రసవింపజేయడం. అయితే ఇప్పుడు సరోగసీ అన్నది స్నేహపూర్వకం కాక, ఫక్కా కొన్ని లక్షల రూపాయల వాణిజ్యంగా మారింది. అంతేకాదు సరోగసీ పేరుతో శిశువిక్రయాల దందా సాగుతోంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణ యూనివర్శల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం. ఇటువంటి దందాకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం 2021లో ది సరోగసీ (రెగ్యులేషన్) యాక్ట్‌ను అమలులోకి తీసుకు వచ్చింది. దీంతో ప్రభుత్వ అనుమతితోనే సంబంధీకుల ద్వారా బిడ్డలు పొందే అవకాశం ఉంది. అయితే దేశ వ్యాప్తంగా సంతాన లేమి పెరిగిపోవడంతో 2023లో ఈ చట్టంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. దీని ప్రకారం సంతానాన్ని కోరుకునే దంపతులు అండ కణం, వీర్యం దానంగా పొందే విధానం ద్వారా తీసుకునే అవకాశం కల్పించింది. భార్యలో లోపం ఉంటే దాత అయిన మహిళ నుంచి అండకణం, భర్తలో లోపం ఉంటే దాత అయిన పురుషుడి నుంచి వీర్యం తీసుకోవచ్చు. ఈ వ్యవహారంలో ఎక్కడా ఆర్థిక లావాదేవీలు, క్రయవిక్రయాలకు ఆస్కారం ఉండ కూడదు. కానీ ఇప్పుడు ఈ నిబంధనలకు విరుద్ధంగా కేవలం సంపాదనే లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక అక్రమ కేంద్రాలు వెలిశాయి. యువకులు అందించే వీర్యం (స్పెర్మ్) కన్నా యువతులు అందించే అండకణం (ఎగ్) డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అండకణం దాతకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు, స్పెర్మ్ దాతకు వెయ్యి నుంచి రూ. 5 వేలు వరకు చెల్లిస్తున్నారు. ఒక్కో అద్దె గర్భంకోసం రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు చెల్లిస్తున్నారు. అద్దెగర్భం మోసే తల్లులు ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, నేపాల్ నుంచి కూడా వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 379 ప్రైవేట్ ఫెర్టిలిటీ, సరోగసీ సెంటర్లు ఉండగా, అందులో 292 కేంద్రాలు అక్రమ దందా నడుపుతున్నాయని తేలింది. సికింద్రాబాద్‌లోని యూనివర్శల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఓ జంటను మోసగించడం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ సెంటర్ కేంద్రంగా శిశు విక్రయాలు సాగుతున్నట్టు బయటపడింది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అట్లూరి నమ్రత, అలియాస్ పచ్చిపాల నమ్రత మరో వైద్యురాలి పేరుతో ఈ రాకెట్‌ను సాగిస్తోంది. సంతానం కోసం వచ్చేవారికి ఎలాంటి అనుమతులు, నిబంధనలతో పనిలేకుండా సరోగసీ చేస్తామని చెప్పి లక్షల్లో వసూలు చేస్తున్నారు. సరోగసీ లేకుండా నిరుపేద దంపతులకు చెందిన పిల్లల్ని అప్పగిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఓ జంటకు ఇలాగే సరోగసీ లేకుండా మోసగించడంతో శిశువు పోలికలపై అనుమానంవచ్చి ఢిల్లీలో డిఎన్ఎ టెస్టులు చేయడంతో అసలు బండారం బయటపడింది. సరోగసీ పేరుతో రాజస్థాన్ దంపతుల నుంచి రూ. 30.25 లక్షలు గుంజినట్టు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

దీంతో తెలంగాణ రాష్ట్రమంతా ఐవిఎఫ్, సరోగసీ కేంద్రాల్లో తనిఖీలు సాగుతున్నాయి. ఇతర దేశాల కన్నా భారత దేశంలో సరోగసీకి అయ్యే ఖర్చు తక్కువ కావడంతో విదేశాల దంపతులు కూడా భారతదేశానికి వచ్చి సరోగసీ చేయించుకోవడం ఎక్కువైంది. ఈ వాణిజ్య సరోగసీని 2015 లో కేంద్రం నిషేధించింది. ఐక్యరాజ్యసమితి అధ్యయనం ప్రకారం భారత దేశంలో 3000 కన్నా ఎక్కువ సంఖ్యలో సంతానోత్పత్తి క్లినిక్‌లు ఉన్నాయని తేలింది. ఏటా 400 మిలియన్ డాలర్లకు పైగా ఈ వ్యాపారం సాగుతున్నట్టు అంచనా. సరోగసీ అక్రమాల వెనుక ఆర్థిక సంబంధమైన సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. అద్దెగర్భాల తల్లులు చాలావరకు కటిక పేదరికం అనుభవిస్తున్నవారే. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ శివారు ప్రాంతంలోలోని గ్రామం సరోగసీ తల్లులకు స్థావరంగా ప్రసిద్ధి చెందింది. ఒకప్పుడు మామూలు కూలి చేసుకుని బతికే వీరంతా సరోగసీ తల్లులుగా మారి లక్షాధికారులయ్యారు. ప్రసవానికి నాలుగైదు లక్షల రూపాయలతోపాటు ఆహారానికి, ఇతర అవసరాలకు మరో ఇరవై వేలు రూపాయలు సులువుగా అందడం తమ జీవితాలను మార్చివేసిందని వారు చెబుతున్నారు. ఈ సరోగసీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి కూడా పాకింది. కేంబ్రిడ్జి యూనివర్శిటీలో పరిశోధనలు, అధ్యయనం సాగించే సామాన్య విద్యార్థినులు తమ ఆర్థిక అవసరాల కోసం సరోగసీ వైపు మొగ్గు చూపుతున్నారు. వీరి అండకణానికి 750 డాలర్ల వంతున కొన్ని సంస్థలు చెల్లిస్తున్నాయి. వీరిలో అండకణం ఉత్పత్తి అమాంతంగా వృద్ధి కావడానికి తీసుకున్న మందులు ఒక్కోసారి వీరి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. శరీరంలో మార్పులు వస్తున్నాయి. అయినా ఆర్థిక బలహీనతలే వీరిని లొంగదీస్తున్నాయి.

# ప్లాస్టిక్ ముప్పు తప్పేదెప్పుడు?



ప్లాస్టిక్ కాలుష్యాన్ని తుదముట్టించడానికి ఐక్యరాజ్యసమితి ఒప్పందం పై అంతర్జాతీయ స్థాయిలో జెనీవాలో వచ్చే ఆగస్టులో చర్చలు జరగనున్నాయి. అయితే ఈప్రతిపాదిత ఒప్పందంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించడానికి కావలసిన చట్టం పొందుపర్చలేదని ప్రముఖ వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్స్‌తో ముడిపడి ఉన్న ప్రమాదకరమైన రసాయనాలను, ప్లాస్టిక్‌ఉత్పతిని నియంత్రించడానికి కఠినమైన నిబంధనలు లేకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆరోగ్యసమస్యను ఈ ఒప్పందం ఏ విధంగానూ పరిష్కరించలేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణనుంచి ప్రమాదకరమైన వస్తువుగా ప్లాస్టిక్‌ను పరిగణించేలా ఒప్పందంలో మార్పులు రావలసి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ మేరకు శాస్త్రీయ ఆధారాలను పెంచడంలో వారి విజ్ఞప్తి ఆవశ్యకత ఆధారపడి ఉంటుంది. నూతన క్రమబద్ధమైన సమీక్ష అధిక నిశ్చయ సాక్షాన్ని కనుగొంది. మానవుల పునరుత్పత్తి, జీర్ణవ్యవస్థ, శ్వాస వ్యవస్థలపై మైక్రోప్లాస్టిక్స్ విపరీత ప్రభావాన్ని చూపిస్తాయని కనుగొనగలిగారు. ఈ సమీక్షలోని 31 అధ్యయనాల్లో కేవలం మూడు అధ్యయనాల్లోనే మానవ ప్రాతినిధ్యం, 28 జంతు అధ్యయనాల డేటా చేర్చినప్పటికీ, ప్రమాదకరమైన జీవప్రభావాలని ఎత్తిచూపాయి. మైక్రోప్లాస్టిక్ ప్రభావంతో సంతాన సామర్థ్యం తగ్గిపోతుందని, పేగుల వాపు వస్తుందని, శ్వాసకోశ వ్యవస్థకు ప్రమాదం కలుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. భారీ ప్లాస్టిక్‌ను విచ్ఛిన్నం చేయడం వల్ల మైక్రోప్లాస్టిక్స్, ప్లాస్టిక్ రేణువులు వెలువడతాయి. వీటిని ఉద్దేశపూర్వకంగా వినియోగంలోకి తీసుకుంటే మానవుల ఊపిరితిత్తుల్లో, రక్తం, మూత్రపిండాలు, ప్లాసెంటా, చివరికి మెదడు కండరాల్లో కూడా కనిపిస్తుంటాయి. ఇవి విషపూరితమైన రసాయనాలు వ్యాప్తి చేస్తాయి. వీటిలో కొన్ని ఎండోక్రైన్ డిస్రప్టర్లు అంటే ఎండోక్రైన్ వ్యవస్థను ఆటంకపరిచే రసాయనాలు. ఇవి హార్మోన్, రోగనిరోధక వ్యవస్థల్లో జోక్యం చేసుకుని తీవ్రప్రభావం చూపిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధులతో ముడిపడి ఉంటా యి. ప్లాస్టిక్ పదార్థాలు 16,000 రసాయనాలతో నిర్మాణమవుతుంటాయి. వీటిలో 4200 రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవి. ఇందులో థాలెట్లు, బిస్‌ఫినాల్, పర్‌పాలీఫ్లోరో ఆల్కైల్ పదార్థాలు క్యాన్సర్, సంతానలేమి, నరాల వ్యవస్థ ప్రమాదకారకాలుగా ఉంటాయి. అయితే అత్యధిక సంఖ్యలో ప్లాస్టిక్‌లో ఉపయోగించే ఈ రసాయనాల డేటా అందుబాటులో ఉండడం లేదు. ఇది ఆరోగ్య నిపుణులకు ఆందోళన కలిగిస్తోంది. ఈ విధమైన సాక్షాలు పెరుగుతున్నప్పటికీ ఐక్యరాజ్యసమితి ప్లాస్టిక్ ఒప్పందం నమూనాలో ఆరోగ్య ప్రమాదాలకు సంబంధించి వీటిని పొందుపర్చకపోవడం గమనార్హం. 'ఈ ఒప్పందం ప్లాస్టిక్ కేవలం వ్యర్థపదార్థంగా కాకుండా ఒక విషపూరిత పదార్థంగా దృష్టిని కేంద్రీకరించవలసి ఉంది. లేకపోతే మనం వ్యాధిని విస్మరిస్తూ లక్షణాలను మాత్రమే నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో నాలుగింటిలో ఒకటి పర్యావరణ సమస్యల వల్లనే అని తెలుస్తోంది. ఇందులో కాలుష్యం, విషపూరిత రసాయనాలు ప్రభావం కూడా ఉంది. ఈ సమస్య స్వల్ప, మధ్యాదాయ దేశాలపై విచక్షణా రహితంగా భారంగా తయారవుతోంది. శిలాజ ఇంధనాలతో ఎక్కువగా తయారయ్యే ప్లాస్టిక్ ఉత్పత్తులు ఇలాగే కొనసాగితే 2060 నాటికి మూడింతలు పెరిగి సమస్య మరింత తీవ్రం అవుతుంది. ప్లాస్టిక్ తయారీలో ప్రతిదశలోనూ విడుదలయ్యే హానికరమైన ఉద్గారాలు, కాలుష్య కారకాలు వెలువడి వాతావరణాన్ని అత్యంత కాలుష్యమయం చేస్తాయి. ప్లాస్టిక్, శిలాజ ఇంధనాల పరిశ్రమలు ఏ విధంగా బడుగువర్గాల సమాజాలను ప్రమాదాన్ని కలిగిస్తున్నాయో లాస్‌ఏంజెలెస్ లోని పర్యావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. గ్యాసులీన్ డిమాండ్ తగ్గిపోతుండడంతో చమురు సంస్థలు ప్లాస్టిక్ తయారీపై దృష్టి మళ్లిస్తున్నాయి. ఇది కాలుష్యాన్ని, వాతావరణ మార్పులకు దోహదం చేస్తోంది. సుదీర్ఘకాలంలో భూగోళానికి, ప్రజలకు, రోగులకు క్షేమం కలగాలంటే ప్లాస్టిక్ తయారీని వీలైనంతవరకు నిరోధించే ప్రయత్నం చేయడం మంచిదని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, తిరిగి రీసైక్లింగ్ చేసి వినియోగించడం వంటి ప్రక్రియలు కన్నా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ విధానాలను అవలంబించేలా ఐక్యరాజ్య సమితి ఒప్పందం సూచనలు అందించాలని వీరు ఆకాంక్షిస్తున్నారు.

# పాఠశాలలా! మృత్యుపాశాలా!!



రాజస్థాన్ ఝాలవార్ జిల్లాలో పిప్లోడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జులై 25న ప్రార్థన చేస్తుండగా ఘోర విషాదం సంభవించింది. స్కూలు భవనంలో కొంత భాగం కూలిపోయి ఏడుగురి ప్రాణాలను బలిగొంది. అనేక మంది గాయపడ్డారు. విద్యార్థుల్లో చాలా మంది గిరిజన వర్గాలకు చెందినవారు. ఈ స్కూల్ రాష్ట్రానికి ఆగ్నేయ దిశగా మధ్యప్రదేశ్ సరిహద్దులో ఉంది. అలాంటి సంఘటనే మరునాడు నాగపూర్ జిల్లాలో జరిగింది. అయితే ఆ సమయంలో స్కూలు సెలవులో ఉంది. ఈ సంఘటనలతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. పాఠశాలలా లేక మృత్యుపాశాలా! అన్న ఆవేదన వ్యాపించింది. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యుడిఐఎస్ఇ) 2023 24 డేటా ప్రకారం రాజస్థాన్‌లోని 70,000 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 84 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ముఖ్యంగా పేద, బడుగు వర్గాల పిల్లలే వీరంతా. ఈ స్కూళ్లలో 8000 పరమ అధ్వానస్థితిలో ఉన్నాయని విద్యావిభాగం అంచనా. అయితే ఈ విధంగా గుర్తించిన స్కూళ్లలో ఝాలవార్ స్కూలుకు చోటు లేకపోవడం విశేషం. అంటే ఈ స్కూలులో అంతగా సమస్యలు లేవని సరిపెట్టుకున్నట్టు తెలుస్తోంది. సౌకర్యాల కల్పనకు గత రాష్ట్ర రెండు బడ్జెట్‌ల్లో రూ. 650 కోట్లు కేటాయించారు. కానీ ప్రభుత్వ యంత్రాంగంలోని అసమర్థత కారణంగా సరైన చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించుకున్నా ఆ మేరకు ఫలితం కనిపించలేదు. ప్రభుత్వ యాజమాన్య విద్యాసంస్థలపై శ్రద్ధ ప్రస్తుతం తగ్గినందున రాజస్థాన్ లోని విషాదం దేశం మొత్తం మీద మేలుకొలుపు కావాలి. దేశంలోని పాఠశాలల్లో జరుగుతున్న ఇలాంటి విషాద సంఘటనలకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అత్యవసర మార్గదర్శకాలు జారీచేసింది. నివారించదగిన ప్రమాదాలైనప్పటికీ కనీస భద్రతా ప్రమాణాలు లోపించడం వల్లనే విషాద సంఘటనలు జరుగుతున్నాయని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు పాఠశాలల భద్రతను సమీక్షించాలని, భవనాలు శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు లేదా పునర్ నిర్మాణాలు చేపట్టాలని సూచించింది. ఈ సందర్భంగా 2021 లో పాఠశాలల భద్రతపై జారీ చేసిన మార్గదర్శకాలను, అలాగే 2016లో జాతీయ వైపరీత్య నివారణ హెచ్చరికలతోపాటు పాఠశాల భద్రతా ప్రమాణాలను మళ్లీ గుర్తు చేసింది. పాఠశాల భవనాల పటిష్టత, విద్యుద్దీకరణ, అత్యవసర సమయాల్లో బహిష్కరణ ద్వారాలు, అగ్నిప్రమాద నివారణ వ్యవస్థలు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించింది. ప్రమాద సమయాల్లో ఏ విధంగా వ్యవహరించాలో, ఎలా స్వయం రక్షణ పొందాలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తగిన శిక్షణ పొందాలని అప్రమత్తం చేసింది. విద్యార్థుల మానసిక, భౌతిక ఆరోగ్య పరీక్షలు కూడా చేయించాలని సూచించింది. ప్రమాదాలు జరిగినప్పుడు 24 గంటల్లో సంబంధిత అధికారులకు తెలియజేయాలని హెచ్చరించింది. అయితే ఇవన్నీ ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన తరువాతనే అధికార యంత్రాంగం కళ్లు తెరుస్తోంది తప్ప ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం లేదు. విద్యారంగంపై వ్యయం జిడిపిలోని 4.6 శాతం నుంచి 6 శాతం వరకు తక్షణం పెంచాలని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఇపి) 2020లో పిలుపునిచ్చింది. మిగతా అవసరాల కన్నా సదుపాయాల కల్పనే ముఖ్యంగా సూచించింది. ఎన్‌ఇపి 2020 చెప్పుకోదగిన సంస్కరణలు సూచించినప్పటికీ, ఐదేళ్లలో దేశంలోని ప్రాథమిక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మెరుగుపర్చడం చాలా తక్కువగానే జరిగింది.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ మద్దతును స్వయం ఆర్థిక సహాయాన్ని తగ్గించడం వైపే విధానపరమైన ఒత్తిళ్లు ఎక్కువగా వచ్చాయి. ప్రైవేట్ రంగ పెట్టుబడులనే ప్రోత్సహించాయి. యుడిఐఎస్ఇ 201920 నివేదిక ప్రకారం దేశంలో 6465 స్కూళ్లకు భవనాలు లేవు. 35 స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. 4417 స్కూలు భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. దేశంలో మొత్తం 15,07, 708 స్కూళ్లు ఉండగా, వీటిలో 10,32,570 స్కూళ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలో ఉన్నాయి. 84,362 స్కూళ్లు ప్రభుత్వ సహాయంపై ఆధారపడి నడుస్తున్నాయి. 3,37,499 అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూళ్లు. ఇతర సంస్థల నిర్వహణలో 53,277 స్కూళ్లు నడుస్తున్నాయి. దేశంలోని మొత్తం పాఠశాలల్లో 10% పాఠశాలలకు చేతులు కడుక్కునే నీటి సదుపాయం కూడా లేదు. దీంతో విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాగే 29.967 స్కూళ్లకు తాగునీటి సౌకర్యం లేదు. అన్ని స్కూళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్న నిబంధన ఉన్నప్పటికీ, 201819 లో 2,67,074 స్కూళ్లలో వైద్య పరీక్షలు అసలు జరగకపోవడం శోచనీయం. ఇలాంటి పరిస్థితుల కారణంగా పేద, బలహీన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను బలవంతంగా ప్రభుత్వ ఎయిడెడ్ లేదా ప్రైవేట్ స్కూళ్లకు వ్యయప్రయాసలకోర్చి పంపించక తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యకు రానురాను ఈ కేటాయింపులు తగ్గిపోతున్నాయి. 2021 22 బడ్జెట్‌లో అంతకు ముందు బడ్జెట్ కన్నా 8.3 శాతం కేటాయింపులు తగ్గించారు. విద్యారంగంపై ఈ విధమైన చిన్నచూపు భావిపౌరుల భవిష్యత్తుకే ముప్పు అన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించడం అవసరం.

## . మండల కేంద్రంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ అహర్నిశలు తెలంగాణ కొరకు కృషి చేసిన వ్యక్తిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన తొలిదశ మలిదశ ఉద్యమంలో పాల్గొని ఎన్నో పోరాటాలు చేసి అవమానాలను భరించి తెలంగాణ సాధనకు మార్గదర్శకుడుగా ఉండి విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేసి ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి తెలంగాణను సాధించడానికి అనునిత్యం కృషిచేసి తెలంగాణను సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని ఆ దిశ గా అడుగులు వేసి తెలంగాణను సాధించడానికి కృషి చేసిన వ్యక్తులలో మొట్టమొదటి వ్యక్తిగా ఆయనను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి గౌరవ సలహాదారు కళ్లెం లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు కొండూరు సత్తయ్య కొండూరు శ్రీరాములు దండ మల్లికార్జున్ ఎక్కడ దేవి శ్రీనివాస్ శీలం ఇందిరా మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ధర్నా -బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిల మీద రాజ్యసభ ఎం పి ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం రామన్నపేటలో విద్యార్థులతో కలిసి మహాధర్న నిర్వహించారు, విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20 శాతం నుంచి 30శాతం కమీషన్లు వస్తాయని అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు,వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని రామన్నపేటలో కాలేజీ బాయ్స్ గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి ఫీజ్ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని ఆయన స్పష్టం చేశారు.చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి,దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ప్రభుత్వ నాయకుల జీతాలకు పెట్టుకోండి ట్రస్ట్ బ్యాంక్ ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారని,ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్,బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి ప్రతి విద్యార్థికి ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి సంక్షేమస్టలకు సొంత భవనాలు నిర్మించాలి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి విద్యార్థుల అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించలి లేని ఎడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేసి రాష్ట్ర ప్రభుత్వంని అట్టుడికి ఇస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం,మోటే నవీన్,మాదం లింగస్వామి,మైపాల్ రెడ్డి,రజాక్, ఉపేందర్,దీపక్, ప్రవీణ్, వైష్ణవి, రమాదేవి, విష్ణు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు. రేగొండ రెండో ఎస్ఐ షాఖాన్



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడప రాదని రేగొండ రెండో ఎస్ఐ షాఖాన్ తెలిపారు.ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ బొమ్మ వద్ద వాహనదారులను బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాల నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని కుటుంబాలను రోడ్డుపాలు చేసి జీవితాలను అర్ధాంతరంగా ముగించవద్దని ఆయన కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు ఆధ్వర్యంలో.... ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ) ఆగస్ట్ 06: కంటోన్మెంట్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గణేష్ జన్మదిన వేడుకలను, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులతో కలిసి, కాంగ్రెస్ పార్టీ 2వ డివిజన్ అధ్యక్షుడు శాంసన్ రాజు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారులు మాట్లాడుతూ... శాంసన్ రాజు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మెరుగైన వైద్యం చేయించుకున్నామని తెలిపారు. శాంసన్ రాజు కు, ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శాంసన్ రాజు మాట్లాడుతూ.... కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారంతో ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, లబ్ధిదారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. 2వ వార్డు అతిపెద్ద స్లంబు ఏరియా అని చాలామంది నిరుపేదలు ఉన్నారని, అర్హులను ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, సంద్రపాటి నాగరాజు అన్నానగర్ మురళి, మంగళ్ నాగేష్, దర్గా రవికుమార్, ధర్మీ, అస్గర్, గౌస్, అక్బర్, గిరి, యాదగిరి, పాండు, వరప్రసాద్, అజయ్ కుమార్, సంపత్, కుమార్, రాహుల్, నర్సింగ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 17వ డివిజన్ వసంతపురంలో నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్): పరకాల కాన్స్టిట్యూషన్ గ్రేటర్ వరంగల్ 17 డివిజన్ వసంతపురంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి ఆధ్వర్యంలో హార్దిక సహాయం చేసినారు వసంతపురం గ్రామ వాస్తవ్యులైన జంగం కిషోర్ అతని ఆరోగ్యం బాగు లేక లివర్ సమస్యతో బాధపడుతూ హాస్పిటల్ లోమరణించడం జరిగింది వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉండగా వాళ్ల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి పిల్లల చదువు విషయంలో ఫ్రీగా హాస్టల్లో చదువుకునే విధంగా మన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలియపరిచి వారికి ఫ్రీ సీటు ఇప్పిస్తానని చెప్పడం జరిగింది విషయంలోకాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన బోనాల మహోత్సవంలో పాల్గొన్న

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): దామెర మండలం లాదెళ్ల గ్రామ బస్టాండ్ వద్ద పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం గ్రామ ప్రజల సహకారంతో అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా వేద మంత్రోచ్చారణల నడుమ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి గారు హాజరై, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దేవతా ఉత్సవాలు గ్రామ సాంస్కృతిక వైభవానికి ప్రతీక సమైక్యతకు నిదర్శనం. గ్రామ అభివృద్ధికి ఆధ్యాత్మికతతో పాటు సమిష్టి ప్రయత్నాలు అవసరంఅని అన్నారు. గుడి నిర్మాణానికి డా. విజయచందర్ రెడ్డి 100116/రూపాయలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని బొల్లారం లో ఘనంగా రక్తదాన శిబిరం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 6: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డ్ పరిధిలోని రిసాలా బజార్ లోని రోహిణి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ డాక్టర్ శంకర్ రావు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి,బోర్డు మాజీ




ఉపాధ్యక్షుడు జయ ప్రకాష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత అధిక సంఖ్యలో రక్త దానం చేశారు.అనంతరం మాజీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయ ప్రకాష్ లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాట సీడీ ని ఆవిష్కరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,రాము,శరత్,డాక్టర్ రోహన్ తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): కొండాపూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవి కుమార్ యాదవ్ గారు మరియు కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీ అరవింద్ చక్రవర్తి చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించడం జరిగింది.కొండాపూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ మాట్లాడుతూ బీజేపీ సిధాంతం ఆదర్శాలకు నీతి, నిజయితీ,నిబద్ధత, క్రమశిక్షణ , చిత్తశుద్ధితో, వ్యవరిస్తానని డివిజన్ లోని బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను సమన్వాయం చేస్తూ, డివిజన్ లోని యువత, స్థానిక ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తాని మాట ఇస్తూ , నా పైన నమ్మకం ఉంచి, నాకు బాధ్యతను ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ గారికి, గంగుల చంద్రశేఖర్ యాదవ్ గారికి, గంగళ రాధాకృష్ణ యాదవ్ గారికి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ గారికి, కైతాపురం జితేందర్ గారికి, బీజేవైఎం నాయకులు తోట్ల భరత్ కుమార్ గారికి , పిల్లి సాయి కుమార్, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి గారికి,శేరి నవీన్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, కొండాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి, బీజేవైఎం నాయకులురాము యాదవ్, సంపత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడి హేయమైన చర్య

### బొట్ల రామారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి



అమరావతి, (శుభోదయం న్యూస్): రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాచగొల్ల రమేష్ మరియు ఇంకా కొంతమంది వైసీపీ నాయకులపై టీడీపీ వారు తెచ్చిన కిరాయి గూండాలు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అధికార బలంతో బరి తెగించి రెచ్చి పోయి దాడి చేయడాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు తీవ్రంగా ఖండించారు.కడప జిల్లా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఈ రోజు ఎమ్మెల్సీ రమేష్ తదితరులపై జరిగిన దాడి అమానుషమని, వాహనాలను ధ్వంసం చేసి మన పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన ప్రదర్శనలు జరిపి మహాత్మా జ్యోతీబాపూలే విగ్రహాలు వద్ద ఆందోళన, నిరసన ప్రదర్శన లను చేపట్టి జయప్రదం చేయాలని బొట్ల రామారావు పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు

### తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి.

### తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

.తెలంగాణ జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొపెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలా రచనలు చేసి , రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసన సభ మరియు శాసన మండలి ఉద్యోగులు , చైర్మన్ పేషీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున డిగ్రీ కాలేజ్ అధ్యక్షులుగా బోడ అవినాష్.

### 75% సబ్సిడీ తో పశుగ్రాస గడ్డి విత్తనాలు

### వికారాబాద్ జిల్లా పశు వైద్యధికారి సదానందం

పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగుచేయడం కోసం పశుసంవర్ధక శాఖ ద్వారా 75% సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు.5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ.500 కాగా సబ్సిడీ రూ.375 పోను రైతులు చెల్లించ వలసిన ధర రూ.125/- పశువుల మేత కోసం పశు గ్రాసభూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అదికంగా గడ్డి ఉత్పత్తి పొంది అదికంగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చుఅని అన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా నల్లగొండలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన గల వారి విగ్రహానికి పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధి కొరకు, తొలి మలిదశ ఉద్యమాలలో, ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమంలో కేసీఆర్ కు వెన్నుదన్ను గా నిలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు విశేష కృషి చేసిన మహనీయుడని అన్నారు.నేడు మళ్ళీ తెలంగాణ రాష్ట్రం..కాంగ్రెస్ పార్టీ కబంధహస్తాల్లో నలిగిపోతున్నదని.. ఏ ఆశయాలతో తెలంగాణ రాష్ట్రం సాధించామో ,ఆ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నదని ఆ న్నారు.మహనీయులు ఏ రాష్ట్ర సాధన కొరకు.. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి.. స్వరాష్ట్ర సిద్ధి కొరకు పోరాడాలో నేడు మళ్ళీ వాటి రక్షణ కొరకు కూడా పోరాడవలసిన పరిస్థితి ఉన్నదని., నేడు..ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను, ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్, నల్గొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా,మాజీ కౌన్సిలర్లు, మారగోని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి కొండూరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు...కంచనపల్లి రవీందర్రావు, సింగం రామ్మోహన్ లొడంగి గోవర్ధన్, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, కందుల లక్ష్మయ్య,బడుపుల శంకర్ , వనపర్తి నాగేశ్వరరావు, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయి నాగార్జున, దండంపల్లి సత్తన్న, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,కంకణాల వెంకటరెడ్డి, కోట్ల జయపాల్ రెడ్డి,గణేష్, ఖతర్నాక్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

తెలంగాణా సిద్ధాంత కర్తగా పేరు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లాఅదనపు కలెక్టర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ 91 వ జయంతి వేడుకలు పురష్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్పూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అబివృద్ది అధికారి ఉపేందర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,జిల్లా అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన రాగీరు నర్సయ్య గౌడ్ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు,వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి



పాపన్నపేట, ఆగస్టు 06, శుభోదయం న్యూస్ - మల్డొడ్డి కృష్ణ : తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్ జయంతిని బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ విష్ణువర్ధన్,సిబ్బందితో కలిసి పుష్పాంజలి ఘటించారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు సిబ్బంది కృష్ణ,వెంకటేశం,మహేందర్ ఉన్నారు.

## నాలుగో వార్డులో సానిటేషన్ పనులను పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 6:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలో జరుగుతున్న పన్నెండు వార్డులలో నాలుగు రోజుల పాటు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు నాలుగో వార్డులో మెదక్ ఆర్డీఓ రమాదేవి పర్యటిస్తూ మురికి కాలువల శుభ్రత మిషన్ భగీరథ నీటిని రోజు వారి సరఫరా విద్యుత్ దీపాల నిర్వాహణ దోమల నివారణకై ఫాగింగ్ చేపడుతున్న చర్యలపైన మరియు పచ్చదనం పరిశుభ్రతపైన అధికారుల చేపడుతున్న పనులను పర్యవేక్షిస్తూ నిర్లక్ష్యం వహించకుండా అధికారులు పనులు చేపట్టాలని,నాలుగో వార్డులో పారిశుధ్య పనులను డ్రైనేజీలను పరిశీలించారు.దోమల లార్వా ఉత్పత్తిని నివారించడానికి పొదలను తొలగించాలని మరియు కాలువలలో ఉన్న మురుగును తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.క్రమం తప్పకుండా అన్ని వార్డులలో ఫాగింగ్ చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన సదాబయినామా ఫైళ్లను పరిశీలించి ధృవీకరించారు.సరైన వాటిని నమోదు చేసి కరెక్ట్ లేని వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి,మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్,సానిటరీ ఇన్స్పెక్టర్ సైదయ్య వార్డు అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 6:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త.ప్రొఫెసర్ శ్రీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,జయంతి వేడుకలను మండల అధికారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజనీకుమారి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు స్వరాష్ట్ర సాధనం కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత అయన జీవితం తెలంగాణకే స్ఫూర్తిదాయకమన్నారు.ఏడున్నర దశాబ్దాల తన జీవితానుభవం,ఆరు దశాబ్దాల ఉద్యమ చైతన్యం నేర్పిన పాఠాలతో ఎలాంటి సమస్య వచ్చినా,దాన్ని తేలికగా పరిష్కరించే ఆలోచన గల మహా మనీషి జయశంకర్ సార్ అని కొనియాడారు.తెలంగాణ ఎందుకు కావాలి? అన్న ప్రశ్నకు పండితులతో పాటు పామరులకు కూడా అర్థమయ్యేలా సరళమైన, వ్యావహారిక భాషలో వేలాది సభల్లో, సమావేశాల్లో కోట్లాది మందికి అర్థమయ్యేటట్టు,పూసగుచ్చినట్టు విడమర్చి చెప్పిన ఆయన ప్రతి మాట ఉద్యమానికి ప్రేరణ కలిగించిందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును సారు ప్రత్యక్షంగా చూడలేకపోయినాడు.కానీ ఆయన రాసిన ప్రతి అక్షరం,చేసిన ప్రసంగాలు,సమగ్రంగా ఇప్పుడిప్పుడే అక్షరబద్ధమై ప్రజలకు చేరువవుతున్నాయన్నారు.నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆయన జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లోకి తీసుకురావడం,ఓ విశ్వవిద్యాలయానికి,ఓ జిల్లాకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టడం,ఏటా ఆయన జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తన మార్గంలో పయనించడమే మనందరి ముందున్న ఏకైక లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు చేయాలి:

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ ఆగస్టు 6 శుభోదయం న్యూస్ (మల్డొడ్డికృష్ణ) : ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా జెండా వంద ం ఉంటుందని, ముఖ్యమైన కార్యక్రమం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేదిక,వి.ఐ.పి.లు, అధికారులు,మీడియా,ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు



సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు.పట్టణం లోని ముఖ్య కూడళ్లు,ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు. వ్యవసాయ,ఉద్యాన,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్యాశాఖ స్టాల్స్ ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎస్.పి.పోలీస్ బందోబస్తు,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య,ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు.మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్,జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్.అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 6:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నేడు గురువారం చేపడుతున్నట్లు మండల తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1778 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు.అదేవిధంగా 3396 కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.వీరికి స్థానిక రైతు వేదిక ఆవరణలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కెసిఆర్ కాలనీ రోడ్డు అంధకారం...భారీ కొండచిలువ ప్రత్యక్షం...

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జంకుతూ వెళ్తున్న కాలనీ ప్రజలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 6:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని హమాలీ కాలనీ నుండి వెంకటేశ్వర కాలనీ మీదుగా కెసిఆర్ కాలనీకి మట్టి రోడ్డు గుండా ప్రజలు రాత్రివేళలో వెళుతుంటారు.రామాయంపేటకు ఏదైనా అత్యవసరం పనిమీద వెళుతుండగా వస్తుండగా మార్గమధ్యలో గత మూడు సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక లైట్లు లేకుండా అంధకారంలో చీకటిలో వెళ్తున్నారు.ఇక్కడ కాలనీకి వెళ్లే రోడ్డు గుండా గత మూడు సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక లైట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు తెలిపారు.అదేవిధంగా ఏదైనా అత్యవసరం పని నిమిత్తం రామాయంపేటకు మట్టి రోడ్డు గుండా వెళుతున్నా గత సంవత్సరం నుంచి ఈ ప్రాంతం అంధకారంలో ఉంటోంది.అడవుల్లో ఉన్నటువంటి కొండచిలువ లాంటి పాములు సంచరిస్తూ రోడ్డు గుండా దాటుతూ వెళ్తున్నాయి.ఈ క్రమంలో గత రాత్రి రోడ్డు దాటుతున్న భారీ కొండచిలువను చూసిన స్థానిక కెసిఆర్ కాలనీవాసులు ఆశ్చర్యనికి గురయ్యారు.ఈ రోడ్డు గుండా పనిచేసుకొని రాత్రి వేళలో వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో కాలనీ ప్రజలు జంకుతూ వెళ్తున్నారు.ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెంటనే స్పందించి కాలనీకి వెళ్లే రోడ్డు గుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైన్ బిగించి విద్యుత్తు లైట్లు వెలిగించాలని కోరుతున్నారు.అలాగే ఈ భారీ కొండచిలువను ఫారెస్ట్ అధికారులు కనుగొని వెంటనే బంధించి తమ కాలనీ ప్రజలను కాపాడాలని అధికారులను వారు వేడుకుంటున్నారు.

## ఘనంగా లంక సురేష్ జన్మదిన వేడుకలు



రామగుండం మండలం, రిపోర్టర్ -(శుభోదయం న్యూస్): ఆలయ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్ లో లంక సురేష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బాగ్స్ పంపిణీ చేశారు. విద్యార్థి దశ నుండీ నాయకుడి గా ఎదుగుతూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నరహరి ఐఏఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న లంక సురేష్ కి ఆలయ ఫౌండేషన్ సభ్యులందరూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ మాట్లాడుతూ సురేష్ ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను, అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున, దయానంద్ గాంధీ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి..

### కార్యదర్శి తుల్జారాణి



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటి పన్ను, నల్ల పన్ను వ్యాపార పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని రేగొండ కార్యదర్శి తుల్జారాణి కోరారు. బుధవారం రేగొండలో ఇంటింటికి తిరుగుతూ గ్రామ కారోబార్, సిబ్బంది ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయంలో అందరి సహకారం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ ముష్క రమేష్, సిబ్బంది మొగిలి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారంతో భోజనం అందించాలి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



రేగొండ మండలం రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి అధికారులను ఆదేశించారు. రేగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం ఇతర సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. సరుకులను స్టీల్ డబ్బాలలో నిల్వ ఉంచి, తప్పనిసరిగా వాటికి మూతలు బిగించాలని వారికి సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ వర్ధంతి.



శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా...ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక మరియు మాదిగ స్టూడెంట్ ఫోరమ్ ల ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తన ఆట పాటలతో గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉర్రూతలూగించిన మహనీయుడు గద్దర్ అని అన్నారు. అనేక విప్లవ, సామాజిక ఉద్యమాల్లో భాగమై బాధిత, పీడితుల పక్షాన పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. బహుజన తెలంగాణ కోసం గద్దర్ అహర్నిశలు శ్రమించాడని అలాంటి బహుజన తెలంగాణ కోసం కవులు కళాకారులు మేధావులు బహుజన సమాజం మొత్తం ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మరియు మాదిగ స్టూడెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ సంజయ్ విద్యార్థులు ప్రవీణ్, అనురాగ్, విజయ్, సుమన్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంబరాలు

రేవంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు బాలాభిషేకం....



శుభోదయం న్యూస్, సంగెం: మండలంలోని గవిచర్ల గ్రామంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటాలకు గవిచర్ల గ్రామంలో పాలాభిషేకం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. గవి చర్ల గ్రామంలో పదిమంది ఇంద్రమ్మ ఇండ్లు బెడ్ లెవెల్ పోసుకున్న లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు మంజూరు చేయడం జరిగింది. ఈ సంతోషంలో లబ్ధిదారులు పాలాభిషేకం చేయడం జరిగింది గ్రామంలో ఉన్న ఇంకా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొంది వాళ్ళ కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగెం మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సొల్లేటి మాధవ రెడ్డి,మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మండల నాయకులు బాషిపాక సదయ్య, గుమ్మడి సంపత్, మహబూబ్ పాషా, పరకాల మహిళా యూత్ ఉపాధ్యక్షురాలు అచ్చ వర్ష,మాజీసర్పంచులు పత్తిపాక రమేష్,బాషిపాక యాకూబ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్లు కోనూరు సతీష్,ఎండి మౌలానా, ముఖ్య నాయకులు అచ్చ బాలరాజు,గోలి రవీందర్,కూస ఎంకన్న,సురేందర్ గౌడ్,వేలూరు వేణు,ముప్పు రమేష్, భాస్కర్, ప్రవీణ్ ,భాగ్యనగర్ ముఖ్య కార్యకర్తలు ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో కాంగ్రెస్ బీసీ ధర్నాలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా బహుజనుల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఘనంగా ఉద్యమించింది. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, పార్లమెంటు మరియు అసెంబ్లీలో వారి హక్కులను కాపాడాలని డిమాండ్



చేస్తూ నేడు న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా చేపట్టారు.ఈ మహాధర్నాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో బీసీ హక్కుల కోసం గళమెత్తారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, దేశ



వ్యాప్తంగా బీసీ ఓటర్లకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమిలో భాగమైన పార్టీ ఎంపీలు భారీగా పాల్గొన్నారు. బీసీ ల హక్కుల సాధన కోసం ఇది చారిత్రాత్మక దిశగా ఒక పెద్ద అడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు. దేశ రాజధానిలో బీసీల గొంతు వినిపించేలా చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

### రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో

## ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

నివాళులర్పించిన నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ కార్యాలయ సిబ్బంది



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్) ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక



సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఆర్ . ఓ ఆంజనేయులు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్ టి పి సి లోని అంబేద్కర్ భవన్ లో

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):ఆగస్టు 1 నుండి 8 వరకు తల్లిపాల వారోత్సవాలు రామగుండం ప్రాజెక్టులోని రామగుండం సెక్టార్ ఎన్టిపిసి లోని అంబేద్కర్ భవన్ లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 6 నెలల దాటిన పిల్లలకు అన్న ప్రాసన మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్, సిడిపిఓ అలేఖ్య పటేల్, సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఆచార్య జయశంకర్ సార్ మన మధ్య లేకపోయినా

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు తోడేటి శంకర్ గౌడ్

టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు గోదావరిఖనిలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ హాజరై ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక ఈ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా 1950 సంవత్సరంలో ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం నుండి మొదలుకొని నాన్ ముల్కీ పోరాటాల నుండి తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలలో నిరంతరం పాల్గొన్న మహోన్నతమైన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. తన జీవితమంతా స్వరాష్ట్రం కొరకే ఉద్యమిస్తూ పరితపించే వారని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రం కళ సహకారమైన వేల తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ, పేరాల రవి, బాలసాని కొమురయ్య , తాళ్ల పెల్లి శ్రీహరి, గంధం పోచం, బాలసాని సరోజన, ములుకుంట్ల గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ లో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

బిసి 42% రిజర్వేషన్ల పై పార్లమెంట్లో చర్చించాలి

టీపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఆగస్టు 6: టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో బీసీ42% రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పోరుబాట కార్యక్రమంలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం భారతదేశంలోనే తెలంగాణ రోల్ మెడల్ గా నిలిచిందన్నారు 42% రిజర్వేషన్ ఆమోదింప చేసేలా రాష్ట్రపతిని ప్రధాని కోరి ఆర్డినెన్స్ జారీ చేసేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో తిగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రసాద్,సీనియర్ నాయకులు కుచవరం సంతోష్,జయల వేణుగోపాల్, నాయిని లింగం, మెదక్ పార్లమెంట్ ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తాళ్ల నవీన్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజలింగం గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మంగలి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు గౌటీ మహేందర్, శివకుమార్ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్

రామగుండం మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):గోదావరిఖని టీ బీ జీ కే స్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహించారు.జయశంకర్ సార్ కు ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969



తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కి ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని తెలంగాణ ఉద్యమ నాయకునికి ఎన్నుకొని ఉద్యమ కార్యాచరణ రూపొందించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు సాధించే దిశగా ప్రో? జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించే దిశగా కేసీఆర్ ముందుకు సాగారని తెలిపారు. జయశంకర్ సార్ కలలుగన్న బంగారు తెలంగాణ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి కోటి ఎకరాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగారుస్తూ కన్నెపల్లి పంపు హౌజ్ నుండి నీటిని ఎత్తిపోసి అవకాశం ఉన్నా నీటిని ఎత్తిపోయకుండా రైతుల పొలాలను ఎండబెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ పర్లపల్లి రవి, జెవి రాజు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్ నీరటి శ్రీనివాస్, కనకలక్ష్మి, సుజాత, కిరణ్ జీ, బుర్ర వెంకటేష్,రామరాజు, హరికృష్ణ, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖని 33వ డివిజన్ లోని పరుశురాం నగర్ లో వీధి దీపాలను మునిసిపల్ ఎలక్ట్రికల్ విభాగం సిబ్బందితో మరమ్మత్తులు చేయించిన మద్దెల దినేష్

వీధి ధిపాల పోల్స్ కి ఎల్ఈడి స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి

ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణం స్పందించిన ఏఈ రాంజి మరియు విద్యుత్ సిబ్బందికి

ధన్యవాదాలు తెలిపిన మద్దెల దినేష్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - (శుభోదయం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ పరుశురాంనగర్ మెయిన్ రోడ్డు నుండి 5వ ఇంక్లైన్ వరకు సుమారు 21 వీధి దీపాలు గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందిని అందులో భాగంగా ఒక ఎనిమిది విధి దీపాలు కార్బన్ రావడం, మరియు లైట్లు చెడిపోవడం, కనెక్షన్లు తొలిగిపోవాడంతో, లైట్లు వెలగకపోగా ప్రధాన రహదారి మొత్తం చీకటి మయం కావడంతో స్థానిక ఇండ్ల ప్రజలు మద్దెల దినేష్ దృష్టికి తీసుకరావడంతో వెంటనే స్పందించి రామగుండం మున్సిపల్ విద్యుత్ అధికారి ఏఈ రాం జి దృష్టికి తీసుకుపోవడంతో వారు వేను వెంటనే స్పందించి సిబ్బందితో వచ్చి వీధి దీపాల మరమ్మత్తులు చేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. విద్యుత్ దీపాల మరమ్మత్తుల ద్వారా పట్టణంలోని వీధులు మరింత ప్రకాశవంతంగా మారాయని, రాత్రి వేళల్లో ప్రజల భద్రతకు భరోసా ఏర్పడిందన్నారు.అదే విధంగా రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ స్పందించి వెంటనే పరుశురాం నగర్ నుండి 5వ ఇంక్లైన్ చౌరస్త వరకున్నా 21 వీధి దీపాలకు ఎల్ఈడి స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు. స్థానిక ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిస్కారం చేయబడుతున్నాయని దినేష్ తెలిపారు